మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 31.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue):186 ‖ వెల (Price) రూ.6.50 | పుష్య మాసం ప్రారంభం

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 5-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి రాత్రి 3-22 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 12-04 వరకు. వర్జ్యం: ఉదయం 9-35 నుంచి ఉదయం 11-12 వరకు. రాహుకాలం: పగలు 3-05 నుంచి సాయంత్రం 4-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-59 నుంచి ఉదయం 9-44 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-01 నుంచి రాత్రి 11-53 వరకు. అమృతకాలం: రాత్రి 7-14 నుంచి రాత్రి 8-50 వరకు.

రేపటికి ప్రపంచ జనాభా **809 కోట్లు!**

2024లో 7.1 కోట్లు పెరిగిన జనసంఖ్య

› 7



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం సూచకంగా సోమవారం రాష్ట్ర శాసనసభలో రెండు నిమిషాలు మౌనం పాటిస్తున్న ఎమ్మెల్యేలు

# భారతరత్నం మన్మోహన్

## దేశ అత్యున్నత పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- తీర్మానానికి మద్దతునిచ్చిన బీఆర్ఎస్
- తెలంగాణ ఆత్మబంధువు మన్మోహన్
- ప్రజల గుండెల్లో ఆయన స్థానం శాశ్వతం
- మాజీ ప్రధానికి శాసనసభ ఘన నివాళి
- హైదరాబాద్‌లో మన్మోహన్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు దేశ సర్వోన్నత పౌరపురస్కారం భారతరత్న ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మన్మోహన్ మృతికి సంతాపం తెలిపేందుకు సోమవారం ప్రత్యేకంగా సమావేశమైన శాసనసభ ఈ మేరకు తీర్మానం చేసింది. తొలుత సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ తరువాత మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ రెండు తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపశిల్పి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూది దేశ దశ దిశను మార్చారని ప్రశంసించారు. దేశ ఆర్థిక వ్యవస్థ జవజీవాలూదిన మన్మోహన్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని › 10వ పేజీలో

### వియత్నాంకు రాహుల్

**సంతాప సమయంలో పర్యటనపై దుమారం**

**న్యూఇయర్ వేడుకల కోసమేనన్న బీజేపీ** › 2

# పని లేని సర్కారు పస లేని కేసు

## కక్ష సాధింపులో భాగమే ఈ-రేస్ అభియోగాలు

- అవినీతే లేనప్పుడు ఏసీబీ విచారణ ఎందుకు?
- రేస్ రద్దు చేసి, కాంట్రాక్ట్ ఎందుకు రద్దు చెయ్యలే?
- కేసులకు భయపడం.. చట్టపరంగా ఎదుర్కొంటాం
- ఏడాది కాంగ్రెస్ పాలన అంతా మోసపూరితం
- ఆరింటిలో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదు
- 2025 కూడా కాంగ్రెస్ ధోకా నామ సంవత్సరమే
- భరోసా ఎగవేతకే క్యాబినెట్ సబ్‌కమిటీ డ్రామా
- 1.39 లక్షల కోట్ల అప్పుతో ఏం ఉద్ధరించిండ్రు?
- మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తేతెలంగాణ): ఫార్ములా-ఈ రేస్‌లో అక్రమాలు జరిగాయని అసెంబ్లీ సాక్షిగా సీఎం పచ్చి అబద్ధాలు చెప్పారని, అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై తప్పుడు కేసు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 360 రోజులు అధికారం వెలగబెట్టి ఆరు గ్యారెంటీల్లో కనీసం అర గ్యారెంటీని కూడా అమలు చేయని ఘనత రేవంత్‌రెడ్డికే దక్కిందని ఎద్దేవాచేశారు. 'అవినీతి జరిగిందంటూ ఏసీబీని ఉసిగొల్పుతున్నరు..ఈడీని తెచ్చి భయపెట్టాలని చూస్తున్నరు..బడే భాయ్..చోటే భాయ్ ఏకమై కక్ష సాధిస్తున్నరు. ఎంతగా భయపెట్టాలని చూసినా బెదిరేదిలేదు.. తప్పుడు కేసులకు భయపడేది లేదు..న్యాయం కోసం కోర్టుల్లోనే కొట్లాడుతాం'అని తేల్చిచెప్పారు. అక్రమాలకు పాల్పడ్డానని తనపై కేసులు బనాయించిన › 2వ పేజీలో

### 2025లో బీఆర్ఎస్ అధ్యక్ష ఎన్నికలు

- కొత్త ఏడాదిలో సంస్థాగతం నిర్మాణంపై దృష్టి
- 'స్థానికం' సమర్థంగా ఎదుర్కొంటాం: కేటీఆర్



# క్రిమినల్ కేసుల్లో రేవంత్ నంబర్ 1

- దేశంలో అత్యధిక కేసులున్న సీఎం ఆయనే!
- రేవంత్‌పై 72 తీవ్ర అభియోగాలతో 89 కేసులు
- సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచిన చంద్రబాబు
- రూ.931 కోట్ల ఆస్తులు కలిగి ఉన్న ఏపీ సీఎం
- అతి తక్కువ ఆస్తులున్న ముఖ్యమంత్రి మమత
- వెల్లడించిన ఏడీఆర్-ఎన్ఈడబ్ల్యూ నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 30: దేశంలో అత్యధిక కేసులు ఉన్న ముఖ్యమంత్రుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. 31 మంది ముఖ్యమంత్రుల్లో ఆయనపైనే అత్యధిక సంఖ్యలో కేసులు నమోదైనట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్(ఎన్ఈడబ్ల్యూ) నివేదిక వెల్లడించింది. ఆయనపై మొత్తం 89 కేసులు ఉండగా, వీటిలో 72 కేసులు ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) కింద నమోదైన తీవ్రమైన కేసులని ఈ నివేదిక పేర్కొన్నది. మొత్తం 31 మంది ముఖ్యమంత్రుల్లో 13 మంది తమపై క్రిమినల్ › 7వ పేజీలో

# ఆర్ఆర్ఆర్ ఘనత కేసీఆర్‌దే



- కేంద్రంతో కొట్లాడి అనుమతులు తెచ్చిన కేసీఆర్
- బీఆర్ఎస్ హయాంలోనే 76 శాతం భూసేకరణ
- 13 నెలల పాలనలో ఎకరం సేకరించని రేవంత్‌రెడ్డి
- ట్రిపుల్ ఆర్‌ని తామేదో తెచ్చినట్టు కోమటిరెడ్డి గప్పాలు
- కేసీఆర్ పనుల్ని ఖాతాలో వేసుకుంటున్న కాంగ్రెస్
- అబద్ధాలు చెప్పడంలో సీఎం, మంత్రుల పోటాపోటీ

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దుష్ప్రచారాలు చేస్తున్నారని, కేసీఆర్ చేసిన పనులు తాము చేసినట్టు గొప్పలు చెప్పుకొంటున్నారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. రీజినల్ రింగ్‌రోడ్డు పనులను తామే చేపట్టామని రెడ్డి హాస్టల్ సందర్శన సందర్భంగా వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రశాంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ 'ఏడాదిగా ప్రజలకు అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి, మంత్రులు పోటీ పడుతున్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ చేసిన పనులను తామే చేసినట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారు. మందికి పుట్టిన బిడ్డను తమ బిడ్డగా ముద్దాడినట్టు వాళ్ల ధోరణి ఉంది. హైదరాబాద్‌కు 100 కిలోమీటర్ల చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలనేది నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో పుట్టిన ఆలోచన. హైదరాబాద్‌ను కాస్మోపాలిటన్ సిటీగా అభివృద్ధి చేయడం, నగరాన్ని ఆనుకుని ఉన్న పట్టణాలను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 100 కిలోమీటర్ల రేడియస్‌లో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించేందుకు సంకల్పించారు. రీజినల్ రింగ్ రోడ్డులో ఉత్తర భాగంలో 160 కిలోమీటర్లకు రూ.12 వేల కోట్లు, దక్షిణ భాగానికి రూ.15000 కోట్లు వెచ్చించి ట్రిపుల్‌ఆర్ నిర్మించాలని 2015లో అంచనా వేశారు. ఇందులో 14 జాతీయ రహదారులు కలుస్తుండటంతో రాష్ట్రంపై భారం తగ్గించేందుకు కేంద్రం ఆధీనంలోని హైవే అథారిటీ ద్వారా ట్రిపుల్‌ఆర్ › 3వ పేజీలో

## కాంగ్రెస్‌ను నమ్మితే.. మొదటికే మోసం

- పచ్చని పంటపొలాల్లో ఫార్మా కంపెనీల చిచ్చు
- పేదల భూములకు లీగల్ చిక్కులు రావా?
- కలిసి పోరాడితేనే రైతుల భూములు పదిలం
- అధికారంలోకి వచ్చాక మాట మార్చిన కాంగ్రెస్!
- 2 లక్షల ఉద్యోగాలేవి? 420 హామీల అమలేది?
- రేవంత్‌పై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ఫైర్
- రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్

కొడంగల్, డిసెంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మితే మొదటికే మోసం వచ్చిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయంగా ఎకరానికి ఏటా రూ.15 వేలు వస్తాయని రైతులు అనుకున్నారని.. కానీ, అసలుకే ఎసరు వచ్చిందని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని హకీంపేటలో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం › 11వ పేజీలో



# ఫార్మా వ్యతిరేక పోరు ఉధృతం

- నిరసనకు కదులుతున్న పల్లెలు
- ఫార్మా బాధిత గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు
- తమ భూములు తమకివ్వాలంటూ తాటిపర్తిలో రైతుల ఆందోళన

రంగారెడ్డి, డిసెంబర్ 30 (నమస్తేతెలంగాణ): రంగారెడ్డి జిల్లాలో ఫార్మా వ్యతిరేక పోరు మళ్లీ ఊపందుకున్నది. కందుకూరు, యాచారం మండలాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన ఫార్మాసిటీని వెంటనే రద్దుచేయాలని, తమ పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, ఇప్పటికే మేడిపల్లి, తాటిపర్తి, కుర్మిద్ద, నానక్‌నగర్ గ్రామాల్లో వ్యతిరేక పోరాటం ప్రారంభమైంది. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్‌గా నియమితులైన కవుల సరస్వతి ఆయా గ్రామాల్లో రైతులను ఏకతాటి మీదకు తీసుకువచ్చి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం › 3వ పేజీలో



› 10

### 'గాంధీ'లో 'కట్టు' కథ!

- సర్జరీ చేసినమన్నరు.. పట్టీ కట్టి పంపించిండ్రు..
- ఆపరేషన్ కోసం ఆరుగురి రక్తం తీసుకున్నరు
- శస్త్రచికిత్స కోసం ఆరోగ్యశ్రీలో అప్రూవల్ చేసి.. థియేటర్‌కు తీసుకెళ్లి చేతికి బ్యాండేజ్
- మళ్లీ నొప్పి ఎక్కువ కావడంతో వేరే దవాఖానకు..
- అక్కడ విషయం తెలిసి గుండెలు బాదుకున్న బాధిత మహిళ

# లష్కర్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు!

- ఇంజినీర్లపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు
- అనుచరుల కోసం అడ్డగోలు పైరవీలు
- మార్గదర్శకాలు పట్టని ఎమ్మెల్యేలు
- ఎమ్మెల్యేల తీరుపై ఇంజినీర్ల గరం

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): నీటిపారుదల శాఖలో ఏ పోస్ట్ అయినా పైరవీలే రాజ్యమేలుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, అనుచరులనే లష్కర్లుగా నియమించాలంటూ పలువురు ప్రజాప్రతినిధులు ఇంజినీర్లపై ఒత్తిళ్లు చేస్తున్నారని తెలుస్తున్నది. ఎమ్మెల్యేలు చేస్తున్న పైరవీలతో ఇంజినీర్లు దిక్కుతోచని దుస్థితిలో పడిపోయారని ఆశాఖలో చర్చ నడుస్తున్నది. నీటివృథాను అరికట్టడంలో ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల తూముల గేట్లు, షట్టర్లు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఆయా గేట్లలో ఎలాంటి చిన్న లోపం తలెత్తినా › 11వ పేజీలో

## తెలంగాణ సిఫారసులకు టీటీడీ గ్రీన్‌సిగ్నల్

- ఒక్కో ప్రజాప్రతినిధి నుంచి › 12
- వారానికి నాలుగు లేఖలకు అనుమతి
- సమ్మతించిన ఏపీ సీఎం చంద్రబాబు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో |
|---|---|---|
| ₹ 80 | 95 | 170 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
| | 117 | 193 |

Conditions Apply



# పీఎస్ఎల్వీ-సీ60 సక్సెస్

- నిర్ణీత కక్ష్యలోకి చేరిన రెండు ఉపగ్రహాలు
- స్పేడెక్స్ మొదటి దశ ప్రయోగం సఫలం
- వారం రోజుల్లో ఈ రెండింటి అనుసంధానం
- అరుదైన ఘనతకు అతి చేరువలో భారత్ › 7



## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**రూ.3 లక్షల రుణం తీర్చే మార్గంలేక బలవన్మరణం**

- పురుగులమందు తాగి మెదక్ జిల్లాలో అన్నదాత మృతి
- పుట్టెడు దుఃఖంతో తనయుడికి తలకొరివి పెట్టిన తండ్రి
- రుణభారంతో జగిత్యాల జిల్లాలో మరో రైతు ఆత్మహత్య

రామాయంపేట, డిసెంబర్ 30: అప్పుల బాధతో ఓ యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారంలో చోటుచేసుకున్నది. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం .. ధర్మారం గ్రామానికి చెందిన అక్కమొల్ల శ్రీకాంత్‌యాదవ్ (26) కొద్ది రోజుల క్రితం తన వ్యవసాయ భూమిలో 3 లక్షల వ్యయంతో బోర్లు వేయించారు. నీళ్లు పడకపోవడం, వాటి కోసం తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. అప్పు తీర్చే మార్గంలేక నాలుగు రోజుల క్రితం ఇంట్లో పురుగులమందు తాగాడు. కుటుంబీకులు గమనించి వెంటనే రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ › 2వ పేజీలో



### పంజాబ్‌ను దిగ్బంధించిన రైతులు

**రైళ్లు, బస్సు సర్వీసుల రద్దుతో స్తంభించిన జనజీవనం**

**హర్యానాపైనా ప్రభావం.. కొన్నిచోట్ల ఉద్రిక్తతలు** › 7



ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు ప్రతులను చూపుతున్న రైతులు

# భూములివ్వాలని బెదిరించారు

- పరిహారం కొట్టేసేందుకు కాంగ్రెస్ నేతల స్కెచ్
- బలవంతంగా మాతో సంతకాలు చేయించారు
- ఒత్తిడి చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి
- మంచిర్యాల కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు

మంచిర్యాల, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూములు ఇవ్వాలంటూ బెదిరించి సంతకాలు తీసుకున్నారని బాధిత దళిత రైతులు వాపోయారు. ఎలాంటి పబ్లిక్ నోటిఫికేషన్ లేకుండా ఐటీ పార్క్ కోసమని తమతో బలవంతంగా సంతకాలు చేయించుకున్న పేపర్లను తిరిగి ఇవ్వాలని కోరుతూ మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పోచంపాడు, వేంపల్లి రైతులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమంగా సంతకాలు సేకరించిన మంచిర్యాల ఆర్డీవో, హాజీపూర్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 'ఐటీ పార్క్‌కు మీ భూములు తీసుకుంటాం. మీవన్నీ లావణి పట్టా భూములు. మీరు ఇప్పుడు సంతకాలు పెట్టకపోతే ప్రభుత్వం పరిహారం ఏమీ ఇవ్వకుండానే గుంజుకుంటుంది' అని ఈ నెల 5న ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌కు పిలిపించి › 2వ పేజీలో